క్లుప్తంగా

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భువనగిరిటౌన్ : కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆఫీస్ బేరర్స్ సమావేశం లో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ , మెడికల్ రంగంలో, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వివిధ రంగాల ఉద్యోగులకు గత రెండు ,మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ పాషా, గొరిగి సోములు జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ ,బోడభాగ్య ,తుర్కపల్లి సురేందర్, సుబ్బారు సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని హాజీపూర్, మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పరిశీలించారు. కొనుగోళ్ల నత్తనడకన సాగనత్తనడకన సాగుతున్నాయని, ఏ గ్రేడ్ ధాన్యాన్ని మిల్లర్లు బీ గ్రేడ్‌గా మారుస్తున్నారని పలువురు తహసీల్దార్ ఎదుట వాపోయారు. ఆయన వెంట ఏఓ పద్మ, పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వార్షిక ఉత్సవాలు



బోనాలను ఎత్తుకుని వస్తున్న మహిళలు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ మారెమ్మతల్లి దేవాలయ ప్రథమ వార్షిక ఉత్సవాలు శనివారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మహిళలు బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యంగా సమర్పించారు. వేడుకల్లో ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉత్సవకమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి మాజీసర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, పున్న నర్సింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, నకిరేకంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

అడ్డగూడూరు: మండల పరిధిలోని జానకీపురం గ్రామానికి చెందిన చింత వెంకటయ్య భార్య చింత కల్పన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం 1990–91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శిం రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు భిక్షంరెడ్డి, నరేందర్, శ్రీనివాస్, దొడ్డి రమేష్, డి.సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

కొప్పుల సోమిరెడ్డికి నివాళి

గుండాల : మండలంలోని వంగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల సోమిరెడ్డి శనివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన మృత దేహంపై అఖిలపక్షం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.షర్ఫోద్దీన్, ఆల్డా మాజీ డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాల అబ్బులు, అండెం కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

బొడ్రాయికి జలాభిషేకం



బొడ్రాయికి పూజలు చేస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి వార్షిక ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు జలాభిషేకం నిర్వహించారు. మహిళలు బోనాలు తీసుకొచ్చి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , వాకిటి అనంతరెడ్డి, యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, బాతరాజు బాల్ నర్సింహ, విద్యాసాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే..

- అధ్వానంగా రాజాపేట- సింగారం రోడ్డు
- ఈ మార్గంలో ప్రయాణమంటేనే భయపడుతున్న వాహనదారులు
- మరమ్మతుల సంగతే మరిచిన అధికారులు



గుంతలమయంగా మారిన రాజపేట -సింగారం రోడ్డు



రాజాపేట- పాముకుంట మధ్య ఇలా..

రాజాపేట : అడుగడుగునా గుంతలతో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మండల కేంద్రం నుంచి పాముకుంట సింగారం వరకు గల రోడ్డంతా గుంతలమయంగా మారింది. దీంతో ఈ మార్గాన ప్రయాణించాలంటేనే వాహనాదారులు భయపడిపోతున్నారు. పుట్టగూడెం, కొడెటి చెర్వు, పాముకుంట, జాల, కొత్త జాల, కాశగూడెం , నల్లగూడెం, సింగారం గ్రామస్తులు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రావడానికి ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ రోడ్డంతా కంకర తేలడంతో వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర వైద్య సేవలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని పలువురు వాపోతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కన్పించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

నిలిచిన పనులు..

2013లో రూ. 21కోటి 20లక్షలతో సింగారం నుంచి యాదగిరిగట్టు వరకు 29.5 కిలోమీటర్ల మేర డబుల్‌లేన్ రోడ్డు నిర్మించారు. అయితే ఈ రోడ్డంతా పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారడంతో 2022లో అప్పటి ప్రభుత్వ ఈ రోడ్డు మరమ్మతులకు రూ. 8కోట్ల 30లక్షలు నిధులు మంజూరు చేసింది. దీంతో 2023 నవంబర్ 23న మరమ్మతుల పనులు ప్రారంభించారు. యాదగిరిగుట్ట నుంచి రాజాపేటలోని చెల్మెడ ఫంక్షన్‌హాల్ వరకు మాత్రమే రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేశారు. రాజాపేట నుంచి సింగారం వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మతులు చేయాల్సి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుంతలమయమైన రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



రాజాపేట నుంచి సింగారం వరకు గల బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తుంది. అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు పూర్తిచేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నాం.

– విజయ్, రాజాపేట

త్వరలో పనులు పూర్తి చేస్తాం

యాదగిరిగట్టు నుంచి సింగారం వరకు బీటీరోడ్డు మరమ్మతులు చేయాల్సి ఉండగా కేవలం రాజాపేట వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయి. రాజాపేట నుంచి సింగారం వరకు బీటీరోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి వచ్చింది. త్వరలో రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టి పూర్తి చేస్తాం.

– భరత్, ఆర్అండ్‌బీ ఏఈ

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



వలిగొండ : ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వలిగొండ : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అగ్రోస్ ఏజెన్సీ, బాలాజీ ఫెర్టిలైజర్స్, అన్నదాత ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులకు ఎరువులు, విత్తనాలు కొన్న వెంటనే బిల్లు ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఏఓ అంజనీ దేవి, సిబ్బంది ఉన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

ఆత్మకూరు(ఎం): లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని ఏఈఓ సౌమ్య అన్నారు. మండలంలోని కప్రాయపల్లి రైతు క్లస్టర్ ఆధ్వర్యంలో వానాకాలం పంటలపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. వాన కాలం పంటలకు సంబంధించి విత్తనపు ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రసీదు తీసుకుని జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని పలువురు సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 16మంది వైద్యులు ఉండాల్సింది కేవలం ఆరుగురే వైద్యసేవలు అందించడం ఏంటని వైద్యాధికారులను నిలదీశారు. రోగులకు అనుగుణంగా వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. 100పడకల ఆస్పత్రిని త్వరగా పూర్తి చేయాలన్నారు. బస్తీ దవాఖానాలలో నిరంతరం వైద్యులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, ఎండీ.పాష, గడ్డం వెంకటేశం, ఆకు ధర్మయ్య, దాసు, శ్రీనివాస్, ఎండీ ఖయ్యూం, ఎండీ జాని, కలకుంట్ల శివకుమార్ పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో ఒకే చోట ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాంతాలవారీగా ఏర్పాటు చేయాలని మల్కాపురం ఎంపీటీసీ లు చిట్టంపల్లి శ్రీనివాస్, బోయ ఇందిరలు కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆహార కల్తీపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, పాలకేంద్రాలను తనిఖీ చేయడంతోపాటు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పశువుల మేత కోసం గడ్డి కటింగ్ మిషన్లు తెచ్చుకున్న రైతులు ఆయా మిషన్లు వాడకపోయిన విద్యుత్ అధికారులు ఏ విధంగా కేసులు నమోదు చేస్తారని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు మరోసారి పునరావృతం కావొద్దని సూచించారు. గ్రామాల్లో వందశాతం పన్నుల వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ రాంరెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ రావు, కిష్టయ్య, బాలరాజ్, వెంకటపతి, కరుణ, భిక్షపతి, సునీత, జానకి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటేయాలి



అడ్డగూడూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్



భువనగిరి టౌన్ : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో నిర్వహించిన ఎ మ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకను చట్టసభల కు పంపాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, పా శం సత్యనారాయణ, జోజి ,సోమిరెడ్డి, విష్ణువర్ధన్,సైదులు, శ్రీశైలం, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషిచేయాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పట్టభద్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్, ఎండీ ఎజాజ్, వినయ్, నితిన్, జలీల్, ఎండీ బషీర్ ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, మల్లన్న టీం ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థితీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వెంకన్న, ఎలిమినేటి మురళి, అనిల్, గుండెగాని కిరణ్, తొండల అనిల్, లోడి మహేష్, దిగోజు భరత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అనిరెడ్డి జగన్‌రెడ్డి, కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనవెంట నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, మేడి రవిచంద్ర, క్రిష్ణగౌడ్, నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ జమీరొద్దీన్, వెంకటేశం, శేఖర్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, మోటె రమేష్, సాల్వేరు లింగం, నవీన్, గంజి హరిప్రసాద్ అస్లాం, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీజేపీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం



బొమ్మలరామారం : మర్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్: పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు

మోత్కూరు : బీజేపీ తోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ పార్టీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య అన్నారు. మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అనాజీ పురం, పాడిచేడు, పాలడుగు, రాగిబావి, పనకబండ, దత్తప్పగూడెం గ్రామాల్లో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, మండల ఉపాధ్యక్షుడు గూడె మధుసూదన్, గుంటి సతీష్, అండెం సుధాకర్‌రెడ్డి, నోముల వెంకన్న, ఎడ్ల రాము, మల్లేష్, కొండల్ పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం

బొమ్మలరామారం : బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పట్టభద్రులు బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగా రామాగౌడ్, తిర్మల కృష్ణాగౌడ్, చిమ్ముల రవీందర్ రెడ్డి, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, వేముల నరేష్, చీర గణేష్,భూపాల్ రెడ్డి, పాములపర్తి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

యాదగిరిగుట్ట రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని మల్లాపురం గ్రామంలో బీజేపీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గోపగాని ప్రసాద్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పట్టభద్రుల ఎమెల్సీగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ జిల్లా కోశాధికారి జి. సోమనర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రారెడ్డి, బూత్ కన్వీనర్ బొట్టు కృష్ణయ్య, ఏనుగు జితేందర్‌రెడ్డి, బండారు సత్యనారాయణ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, వెంకటేశం, గోశిక పురుషోత్తం, పాండు, ఉష్కాగుల శ్రీశైలం, సురేష్, కృష్ణ, శ్రీశైలం, ఆనంద్, దండెం సత్తిరెడ్డి, బొంగు పాండు, గోశిక నరహరి, చింతకింది సంపత్, గోశిక భావనాఋషి, ధనుంజయ, వరగంటి భానుప్రకాష్, బింగి వంశీనాథ్, కోటేశ్వరి, గీత పాల్గొన్నారు.

వలిగొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రం తోపాటు, మండలంలోని వెల్వర్తి, పహిల్వాన్ పురంలో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, సుభాష్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, నందికొండ గీతారెడ్డి, లక్ష్మి దశరథ, బండారపు లింగ స్వామి, మారోజు అనిల్ కుమార్ , సత్తయ్య, మారోజు అనిల్ కుమార్, దోగిపర్తి సంతోష్, గంగదారి దయాకర్, మందుల నాగరాజు, బర్ల మల్లేశం, నరేందర్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటేస్తే ఉపయోగం ఉండదు



మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

భువనగిరి: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ఉపయోగం ఉండదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన లేదని ఆరోపించారు. బ్లాక్‌మెయిల్ చేసే వ్యక్తి తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. దక్షిణ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత బీజేపీ తీసుకుంటుదన్నారు. న్యాయవాద వృత్తిని వదులుకుని ప్రజలకే సేవ చేసేందుకు వచ్చిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం పాల్గొన్నారు.

ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం



భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : ప్రచార కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆలేరురూరల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డులో శనివారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, నర్సింహులు, భరత్, ఎండీ మహమద్, సిద్దులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ నాయకులు సుంచు నాగరాజు,గడ్డం సతీష్ గౌడ్, దుంప పరుశరాములు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలచంద్రంగౌడ్, కొండమడుగు రోషన్, అయిలయ్య పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొరిగాల బాలమల్లు, సంగి బాలరాజు, మల్లేష్, కొమ్మగల్ల దయాకర్, నాగరాజు, పరశురాములు, మాధవరెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అనాజిపురం, పాడిచేడు గ్రామాలలో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, విష్ణుమూర్తి, అనిత, సైదులు, సోలిపురం లక్ష్మీనర్సింహ రెడ్డి, వల్లందాస్ వెంకటయ్య, చుక్కా కృష్ణ, మర్రి అనిల్, చేతరాశి వెంకన్న, కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి, పురుగుల రమేష్, వెంకన్న, జంగ నరేష్, జంపాల యోగానందం తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

భువనగిరిటౌన్ : ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి,యువజన, ప్రజాసంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ , ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ భాస్కర్ నాయక్ ,బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాందేవ్ యాదవ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అభిలాష్ , భూక్యా సంతోష్ నాయక్, ఈర్ల రాహుల్, శివ, మహేష్, రాంబాబు, వరుణ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం, వడపర్తి గ్రామాలతో పాటు భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఫీడర్‌లో మెయింటనేన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

వేధింపులకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి క్రైమ్: పట్టణంలోని సింగన్నగూడెంలో గల గిరిజన బాలికల హాస్టల్‌లో వార్డెన్ సహకారంతో అమ్మాయిలను లైంగిక వేధింపులకు గురిచేస్తున్న ట్రైబల్ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ ఓ విద్యార్థిని తండ్రి ఎం. రవి శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వేధింపులు భరించలేక పది మంది అమ్మాయిలు చదువు మధ్యలో మానేసి హాస్టల్ నుంచి వెళ్లిపోయారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సెక్రటరీ గిరిజన శాఖ, కమిషనర్ గిరిజన శాఖ, ముఖ్యమంత్రికి కూడా ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అనాథాశ్రమంలో అన్నదానం

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలోని సహృదయ అనాథాశ్రమంలో వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు పాలకుర్తి వేణుమాధవ్ రజినీలు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, చీకటిమల్ల రాములు పాల్గొన్నారు.